
# వర్ణ రాహిత్యం!

కృత్తిక

ఒంగి బూటు లేసులు కట్టుకుంటున్న రవి- "కాఫీ తీసుకోండి" అన్న శ్వేత మాటలకు తలెత్తి చూశాడు. శ్వేత అంతవరకు భర్తనే చూస్తున్న దల్లా అతను తలెత్తి చూచేసరికి తడబాటుగా తన చూపుల్ని మరో వేపు త్రిప్పుకోవా లన్నట్లు ముఖం అటువేపు త్రిప్పే "సింది. రవి చిన్నగా నవ్వుకుని కాఫీ కప్పు అందుకున్నాడు. అతను కప్పు అందుకో వడమే తరువాయి ఎంతో పని ఉన్నదాన్లా గబగబ ఇంట్లోకి వెళ్ళిపోయింది శ్వేత. రవి చిన్నగా నిట్టూర్చి కాఫీ త్రాగసాగాడు.

రవి పచ్చని శరీరచ్ఛాయతో ఎత్తుగా, అందుకు తగ్గ లావుగా ఉంటాడు. ఉంగరాల జుత్తు. చిలిపిగా చూ సే కళ్ళు. చూడగానే ఎవరినైనా ఇట్టే ఆకర్షించే స్వరూపం అతనిది. శ్వేత రవి భార్య. ఆమె పేరు శ్వేత గాని, ఆమె మాత్రం నల్లగా ఉంటుంది. కానీ శ్వేత నలుపైనా మంచి అందగత్తె. రంగు తేడా మినహా రవి, శ్వేత మంచి పర్సనాల్టీగల జంటగా చెప్పుకోవచ్చు. ఇక్కడే చిన్న చిక్కుముడి. తను నల్లగా ఉన్నందువల్ల తెల్లగా ఉన్న రవికి తగిన భార్యను కానేమో అన్న ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ శ్వేతలో ఎక్కువ. అలాంటి భావన మనసులోకి రానివ్వ వద్దని రవి అనేకసార్లు భార్యకు బోధపర్చాడు కానీ, ఆమెలో ఆ న్యూనత పోలేదు.



అన్నం వడ్డించేటప్పుడు, కాఫీ ఇచ్చేటప్పుడు... ఇలా ప్రతీ పని రవి సమక్షంలో చేయవల సి వచ్చేప్పుడు ముభావంగా, భర్త కళ్ళలోకి వీలైనంత వరకు చూడకుండా ఉండేందుకే ప్రయత్నిస్తూం టుంది. రవికి ఇది మొదట్లో బాధగా, చికాకుగా అనిపించినా, ఆమె బలహీనతను సహృద యంతో అర్థం చేసుకొని క్రమేణా ఆమెను మార్చుకో వచ్చని నిర్ణయించుకున్నాడు. ఆమె వద్దంటున్నా ,నవ్వించడం వంటి పనులతో ఆమెను కొంతవ రకు దారికి తీసుకొచ్చాడు.

శ్వేత పనిపాటల్లో మంచి నేర్పరి. రవికి లేచిన దగ్గరనుంచి ఆఫీసు కెళ్ళేదాకా అన్నీ పన్లు శ్వేతే చేస్తుంది. బ్రష్‌మీద పేస్టు వెయ్యడం దగ్గర నుంచి, తల దువ్వడం వరకూ... అన్నీ తన ఆధ్వర్యంలోనే జరిపిస్తుంది. రవికి ఆమె చేస్తున్న సేవ చూస్తే ఆమె ఓపికకు ఆశ్చర్య మనిపిస్తుం ది. ఇటువంటి భార్య దొరకడం తన పూర్వజన్మ సుకృతం అనుకుంటాడు.

కాఫీ త్రాగడం పూర్తి చే సి, కప్పు టేబులుమీద ఉంచే సి వంటింట్లో ఉన్న శ్వేత దగ్గరకు వెళ్ళి శ్వేతా అని పిలిచాడు రవి. ఉలిక్కి పడ్డట్టుగా ఇటు తిరిగి భర్త కళ్ళలోకి చూచి వెంటనే కళ్ళు దించేసుకుంది శ్వేత.

"చూడు, శ్వేతా! నీ కెన్నిసార్లు చెప్పినా నీలో ఆ న్యూనత పోగొట్టుకోవడం లేదు. నాతో చనువుగా ఎందుకుండవు? నిన్ను చూచి నే నేమైనా అన హ్యించుకుంటున్నట్టు ప్రవర్తిస్తున్నానా?" అన్నా డు రవి.

"అబ్బే, లేదండీ!" అంది తడబడుతూ.

"మ రెందుకు ముఖం చాటు చేసుకుంటావు? మన పెళ్ళయి సంవత్సరం కావస్తున్నా, ఇంకా మన మధ్య ఏదో దూరం ఉన్నట్టుగానే ప్రవర్తిస్తున్నా వు. నీ కిష్టం లేకపోతే చెప్పు- నే నింట్లో ఎక్కువగా ఉండటం మానేస్తాను" అన్నాడు నిష్ఠూరం, బెది రింపు మిళితం చేస్తూ.

శ్వేత తొట్రుపడింది. "అంత పని మాత్రం చేయకండి. ఏమిటో నాలో బలహీనత- నన్ను చూచి మీరేం బాధపడతారో అని భయం. అంతే! మీ రెప్పుడూ నా కళ్ళ ఎదుటే ఉండాలనీ కోరు కుంటున్నాను. ఆఫీసు కెళ్ళి మీ రొచ్చేదాకా ఎలాగే ఉంటుంది. ఏదో వెలితి అనిపిస్తుంది."

"మరి నాతో ఎందుకు కలుపుగోలుగా ఉండవు?"

"లేదు... లేదు. ఇకమీదట ఉంటానండీ" అంది.

రవి ఆమె మాటలకు నవ్వుకున్నాడు. ఇదే అదనుగా తలంచి "మరైతే ఇలారా! నా దగ్గరగా వచ్చి,నా కళ్ళలో కళ్ళు పెట్టి,ప్రేమగా ఓ ముద్ది వ్వు" అన్నాడు చిలిపిగా చూస్తూ.

"అబ్బ ఆశ!" అంది,మనసులో పొంగిపోతూ నవ్వుకుంటూ.

"అదుగో! అయితే ,నేను మరి ఇంటికి రాను." బెదిరించాడు.

శ్వేత ఒక్క ఉదుటున వచ్చి రవి నోటి కడ్డంగా చేయి ఉంచి."ఆ మాట కలలో కూడా అనకండి" అంది.

"ఊఁ... మరి నే చెప్పినట్టు చేస్తావా, లేదా?"

"చేస్తాను."

"మరి, కానీయ్!" రవి కొద్దిగా వంగాడు. శ్వేత బెదురుతూ కనురెప్పలు పైకెత్తి రవి ముఖాన్ని చూచింది. 'ఎంత అందంగా ఉన్నారు' అను కుంది మనసులో. ఆమెలో ఏదో గర్వం. పులకింత. ఒక్క క్షణం తనను తాను మరచింది. అంతే- రవి చటుక్కున ఆమె పెదాలపై ముద్దు పెట్టుకుని,గ ట్టిగా వాటేసుకున్నాడు. శ్వేత మనసు ఏవో లోకాల లోకి పరుగులు తీ సింది. కొద్ది సేపటికి తేరుకుని బలవంతంగా రవి కౌగిలిలోంచి విడిపించు కుంది.

రవి నవ్వుతూ,"మరి నే వెళ్ళొస్తా! గేటువరకు వచ్చి సాగనంపాలి" అన్నాడు.

"ఊఁ...హుఁ! నేను రాను" అంది.

"అదిగో మళ్ళీ..." రవి.

"అది కాదండీ. నే నవతల కొస్తే ఇరుగు పొరుగులు చూస్తారు. వాళ్ళ చూపులు, నవ్వు లు...ఏమిటో అదో మాదిరిగా అనిపిస్తుంది."

"అదుగో... అదే వద్దంటున్నది. వాళ్ళను పట్టిం ంచుకోకు. మనం భయపడుతున్న కొలదీ వాళ్ళు భయపెడుతుంటారు. ఒకరు ఏమనుకుంటారో అన్న భావం మనసులోకి రానియ్యకు. కమాన్!" అంటూ చెయ్యి పట్టుకుని లాగాడు రవి.

"అబ్బబ్బ... ఉండండి! చీర సరిగా సర్దుకోని య్యండి మరి!" అని చెయ్యి విడిపించుకొ ని,"ఊఁ...పదండి" అంది శ్వేత.

"దట్స్ గుడ్. చూడు, నీ పెదాలు ఇంకా మెరుస్తూనే ఉన్నాయి" అన్నాడు కదుల్తూ.


"అబ్బబ్బ! చాల్లెండి, పదండి" అంది శ్వేత నవ్వుతూ.

రవి స్కూటరు తీ సి స్టార్టు చేశాడు. శ్వేత వెళ్ళి గేటు తీ సింది. "టాటా,శ్వేతా" అంటూ స్కూట రు పోనిచ్చాడు. శ్వేత చెయ్యి ఊపింది. భర్త కనుమరుగయ్యాక గేటు వే సే సి అటూ ఇటూ చూచింది. ఆమె అనుకున్నట్టే ఇరుగు పొరుగు అమ్మలక్కలు వాకిట్లో నిలబడి శ్వేతకే సి చూస్తూ నవ్వుకోసాగారు. శ్వేత ఒక్క క్షణం బాధపడింది. అంతలో తేరుకుని నెమ్మదిగా నడుచుకొంటూ ఇంట్లోకి వెళ్ళిపోయింది. వెంటనే పెద్దగా నవ్వులు వినిపించాయి.

లోనికెళ్ళి సోఫాలో కూలబడింది శ్వేత. ఆమెలో ఆలోచనలు చుట్టుముట్టాయి. భగవంతుడు తన నెందు కింత నల్లగా పుట్టించాడు. పుట్టించాడు పో- రవిలాంటి తెల్లనైన, అందమైన వానికి భార్యగా ఎందుకు చేశాడు? చేశాడు పో- తన ఇరుగు పొరుగులు తననెందు కింత ఎగతాళి చెయ్యాలి? చేశారు పో- త నెందుకు బాధ పడాలి? అంతా తన దురదృష్టం. రవి మనస్సు మంచిది గనుక తనను ప్రేమతో ఆదరిస్తున్నాడు. అదే ఇంకెవరైనా అయి తే త నెన్ని పాట్లు పడేదో?

నిజానికి రవితో శ్వేత పెళ్ళి జరగడం గమ్మత్తే. శ్వేతకు పెళ్ళవదని ఇంటిల్లిపాదీ బెంగ పెట్టుకునే వారు. 'ఇంత నల్లగా ఉన్నదాన్ని ఎవడు చేసు కుంటాడు? దీనికి ఎన్ని వేలు కట్నం పొయ్యాలో? పో సినా ఎవడైనా మొగ్గుతాడో,లేదో? మొగ్గినా- దీనితో కాపురం చేస్తాడో,లేదో?' ఇలా పలు రకాలు గా శ్వేత తల్లి బెంగ పెట్టుకునేది. చాలామంది శ్వేత ముఖంమీదే "మ సి బొగ్గూ" అని అనేవారు. అన్నీ సహిస్తూ శ్వేత మనసులోనే కుమిలిపోయేది. తనతోడి ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు అయిపో తున్నా యని, తనకు పెళ్ళి కుదరదేమోనని బెంగపడేది. ఈ విషయంలో ముఖ్యంగా శ్వేత తల్లి చాలా బాధాకరంగా ప్రవర్తించేది. "ఏ వెధవనైనా చూ డండి. దీనికి మూ డు ముళ్ళు వేయి స్తే గాని,నా మనసు కుదుటపడదు" అనేది. కన్నతల్లే అంత మాట అన్నప్పుడు తనెందు కింకా బ్రతకాలి అని పించేది. కానీ,తండ్రి మంచితనం, ఆదరణ తనకి ఊరట కలిగించేది. ఏనాటికైనా శ్వేతకి మంచి భర్త దొరుకుతాడని తండ్రి ఛాలెంజీ చే సేవాడు తల్లి తో. ఆమె ఎద్దేవా చే సేది. నీరు దాచిన మూ ట ఎక్కువై మీ అమ్మాయికి ఆఫీసరు మొగుడుగా వస్తాడు లెండి" అని ఎత్తి పొడిచేది. అదేం ఖర్మో గాని,తన తరువాత పుట్టిన ఇద్దరు చెల్లెళ్ళు, ఇద్దరు తమ్ముళ్ళు తనలా కాకుండా తెల్లగా పుట్టా రు. తనే ఏదో పాపం చేసుకున్నదాన్లా నల్ల రంగుతో పుట్టింది. ఏది ఏమైనా అవమానాలు సహిస్తూ బ్రతకాల్సిందే అని నిశ్చయించుకొంది తను.

ఇలాంటి విచిత్ర పరి స్థితిలో నున్న తనకు అనుకోకుండా రవితో పెళ్ళి నిశ్చయమైంది. నాన్న గా రన్నట్టు ఆఫీసరు గాకపోయినా, బాంక్ గుమా



స్తాగా రవి బాగానే సంపాదిస్తున్నాడు. అతని ఉద్యోగం కంటే చెప్పుకోవాల్సింది అతని అందం. అంత అందగాడు తనకు భర్తగా దొరుకుతాడని తనే కాదు; ఎవరూ ఊహించి ఉండలేదు. రవి అందానికి తోడు అతనిలో ఎదిటివారిని సహృదయంతో అర్థం చేసుకొనే గొప్ప గుణం ఉంది. అదే తనకి రక్ష. పెళ్ళయాక జీవితం ఎలా ఉంటుందో అని భయపడిన తనకు. రవి మంచి మనసు ధైర్యాన్ని ఇచ్చింది.

అంతా బాగానే ఉంది కానీ. ప్రస్తుతం తమ ఇంటిచుట్టు ప్రక్కల ఉన్నవారితోనే బోలెడు ఇబ్బంది ఎదురైంది. ఆఖరుకు తన అత్త. ఆడబిడ్డలైనా తనను గురించి అలుసుగా మాట్లాడలేదు కానీ. ఈ అమ్మలక్కల బెడద ఎక్కువైంది.

మొట్టమొదట రవితో త నీ ఇంటికి వచ్చిన రోజున అమ్మలక్క లందరూ వింతగా చూడటానికొచ్చారు. అది సహజం గనుక తనేమీ అనుకోలేదు. కానీ. రానురాను వాళ్ళు పని ఉన్నా.లేకపోయినా తమ ఇంటికి రావడం. ఏవో కబుర్లు చెప్పడం. సూటిపోటీ మాటలాడ్డం చెయ్యసాగారు. అది చాలక "మహిళా సమాజం" అంటూ తనని అందులో మెంబరుగా జాయిన్ కమ్మని బలవంతం పెట్టారు. తను ససేమిరా జాయి నవనంది. కానీ. రవి బలవంతంవల్ల జాయినవక తప్పలేదు." నలుగురిలో తిరిగితే నీలో ఉన్న బెదురు కొంతవరకు పోతుంది" అని బోధ పర్చాడు. తను వెళ్ళక తప్పలేదు.

అది పేరుకు మహిళా సమాజమే గానీ. అక్కడ చేరినవా రందరూ ఎంత సేపు పేకాట ఆడటం. మగవాళ్ళ ప్రవర్తన గురించి చెప్పుకోవడం. చీరలు. సినీమా కబుర్లు. ఫలానావాడి పెళ్ళాం ఇలాంటిది...అనే కబుర్లు తప్పితే స్త్రీలకు పనికచ్చే ప్రసంగాలంటూ ఏమీ ఉండవు. ఓసారి క్లబ్ వార్షికోత్సవానికి తన చేత చిన్న ప్రోగామ్ ఇప్పించారు. తనకి సంగీతంలో కాస్త ప్రావీణ్యత ఉన్నదన్న సంగతి రవికి తెలుసు గనక వాళ్ళతో చెప్పి ప్రోగ్రామ్ ఏర్పాటు చేశాడు. ఆవేళ పాడక తప్పలేదు. తను బాగా పాడగలనన్న సంగతి తనకు తెలుసు. అందరి మెప్పూ లభించింది. దాంతో పాటు "కోకిల లాగ పాడారండీ" అన్న చురక కూడా తగిలింది. ఏం చేయగలదు తను? వింటూ ఊరుకోక తప్పదు.

ఆలోచనల్లో పడి కాలమే మర్చిపోయిన శ్వేత ఒక్కసారి తేరుకుని గబగబా వంటింట్లోకి నడిచింది.

** ** **

"ఏమిటి ఈవేళ పరధ్యానంగా ఉన్నారు?" అన్న సరళ మాటలకు. అంతవరకు దీర్ఘాలోచనలో నిమగ్నుడైన రవి ఉలిక్కి పడి "అబ్బే. ఏం లేదండీ" అన్నాడు.

సరళ చిన్నగా నవ్వి. "ఏమీ లేకపోవడం ఏమిటి లెండి. మీ ముఖం చూ స్తేనే తెలుస్తోంది. నేను తెలుసుకోకూడని దైతే చెప్పొద్దు లెండి" అంది.

రవి. సరళ ప్రక్క ప్రక్కనే పని చే సే గుమాస్తాలు. ఆ రోజు బాంక్ కూడ పెద్ద రద్దీగా లేదు. రవి. సరళ అదే బాంక్‌లో చాలా రోజులుగా పని చేస్తూండటాన. వారి మధ్య కాస్త చనువు.స్వాతంత్ర్యము ఏర్పడ్డాయి. ఒకరి మంచి చెడ్డలు ఒకరు చెప్పుకోవడం వారి కలవాటు. అరమరికల్లు లేవు. మనసు విప్పి మాట్లాడుకునే చనువు ఉంది.

సరళ మాటలకు రవి అదోలా నవ్వి. "అంత చెప్పకూడనిదేం కాదు. అయినా. మీ దగ్గర ఏ విషయం నేను దాచలేదు కూడా" అన్నాడు.

"మరయితే. చెప్పండి... మీ శ్రీమతి గురించా?" శ్వేత సంగతి సరళకు తెలుసు.

రవి నిట్టూర్చి చెప్పసాగాడు."అవునండీ! నా భార్యను నేను పొగడటం కాదు గాని. ఆమె చాలా అమాయకురాలు. కానీ...మీకు తెలుసు కదా- ఆమె శరీరం రంగు నలుపు. ఇరుగు పొరుగులతో చాలా చికాకుగా ఉంది. ఆమె అమాయకత్వాన్ని. అలుసుగా తీసుకుని ఆమెను మరింత బాధ పెడుతున్నారు. దాంతో శ్వేత మరింత కుంచించుకుపోతోంది. నా దగ్గిర కూడా ఫ్రీగా ఉండలేకపోతోంది. నా శాయశక్తులా ఆమెలో గల కాంప్లెక్సును పోగొట్టలని ప్రయత్నిస్తున్నాను. కానీ. ఆమె తేరుకోలేకపోతోంది!" భారంగా అన్నాడు. ఇద్దరి మధ్య రెండు నిమిషాలు మవునంగా దొర్లాయి.

"ఓ పని చేద్దామని అనిపిస్తోంది" అంది సరళ.

ఏమి టన్నట్టు చూశాడు రవి.

"మీ రుండే లైన్లో ఏవైనా ఇళ్ళు ఖాళీగా ఉన్నాయా?" అంది సరళ.

"ఎందుకు?" అన్నాడు రవి తెల్లబోతూ.

"ముందు చెప్పండి" అంది సరళ.

"ఓ ఇల్లు ఉన్నట్టు గుర్తు. ఈ మధ్యనే 'టులెట్' బోర్డు చూశాను. మా ఇంటికి నాలుగిళ్ళ తరువాత అనుకుంటాను." సందిగ్ధంగా చూస్తూనే అన్నాడు రవి.

సరళ మందహాసం చేస్తూ."అయితే సాయంత్రం మాశ్రీవారూ. నేనూ వస్తాం. ఆ ఇంట్లో మేం అద్దెకు దిగుతాం" అంది.

రవి అయోమయంగా చూడసాగాడు.

సరళ తన ఆలోచన వివరించింది-"శ్వేత ఒక స్త్రీ. ఆమె నల్లగా ఉంటుందన్న మిషతో సాటి స్త్రీలే ఆమెను చులకన చేస్తుంటే అది ఈనాటి నాగరిక స్త్రీ సమాజానికే సిగ్గుచేటు. స్త్రీకి స్త్రీయే శత్రువు కారాదు. 'మహిళాభ్యుదయం' అంటూ మహిళా సంఘాలు స్థాపించి కొన్ని కొన్ని పనులను మాత్రమే నిర్వహిస్తూ. ఇలాంటి ముఖ్యమైన విషయాలను పట్టించుకోవడం లే దెవరూ! పురుషులతో సమానంగా అన్నింటా తన ప్రత్యేకతను చూపుతున్న ఈనాటి నారీలోకం ఇంకా కొన్ని బలహీనతలను పోగొట్టుకోవడం లేదు. నిజానికి మగవారైనా మీరు-స్త్రీ అయిన శ్వేతను ఆమె మనసును గుర్తించి. ఆమెతో జీవితం పంచుకుని ఆమెకు బాసటగా నిలిచారు. కానీ. సాటి స్త్రీలైన మీ ఇరుగు పొరుగు అమ్మలక్కలు శ్వేతను ఏడిపిస్తున్నారూ అంటే...వారిలో ఇంకా వికాసం కలుగలేదనే తెలుస్తోంది. తాము గేలిచేస్తున్నది తమలాటి స్త్రీనే అన్న సంగతి వాళ్ళకు తెలియడం లేదని తోస్తూంది. అందుచేత వాళ్ళకి నిజాన్ని గ్రహించేట్టుగా చే సి. ఒక్క శ్వేతలాంటి స్త్రీలనే కాదు- విధి వంచితులైన పడతులను కూడా సానుభూతితో చూడగల మంచి గుణం వాళ్ళలో కలిగించాలి."

"అందుకు మీరేం చేయగలరు?" విప్పారిన నేత్రాలతో అన్నాడు రవి.

"ఏమైనా చేయగలను! మీ పొరుగుకే వచ్చి మీ ఇరుగు పొరుగు స్త్రీలతో స్నేహం చే సి. వాళ్ళలో గల గిల్టీని పోగొడతాను. ముఖ్యంగా శ్వేతకు మీ ఏరియాలో సరైన స్నేహితులు లేరు. ఒక మంచి స్నేహితురాలిగా ఆమెను ఆకర్షించి. ఆమెలో మార్పును తీసుకొస్తాను. మీతో కంటే నాతో ఎక్కువ చనువుగా ఆమె తిరగొచ్చు.

ఏది చెప్పుకోడానికైనా ఓ స్నేహితురా లంటూ ఉండటం ఎంతో అదృష్టం. మీతో చెప్పుకోలేనివి నాతో చెప్పగల్గుతుంది. మాఇద్దరి స్నేహం చూశాకైనా మిగతా అమ్మలక్కల్లో మార్పు రావచ్చు. అందుకు ఎన్ని రోజులైనా పట్టనీయండి. ఇది మా స్త్రీ జనాభ్యుదయ సమస్య. సరళ మొహంలో పట్టుదల కనిపిస్తోంది.

"ఇది జరిగే పని కాదు." రవి సందేహంగా అన్నాడు.

"పట్టుదల ఉండాలేగాని. జరగని పనంటూ లేదు. మీరే చూస్తారుగా? నడిపించే సారధి ఉండాలే కాని నడిపించేవా రెందరో" అన్నారు. ఉదాహరణకు కోతులతో రాముడు వారధి కట్టడం."

రవి మనసులోనే సరళకు కృతజ్ఞతలు చెప్పుకున్నాడు. తను ఆశించే అభ్యుదయ స్త్రీ సరళలో రూపం పోసుకున్నట్లు కనబడుతోంది. మిగతా అమ్మలక్కల మాట ఏమోగాని. శ్వేతకు ఓ మంచి స్నేహితురాలు దొరుకుతుంది. సరళ అన్నట్టు ఆమెకు సరైన స్నేహం చేసే స్త్రీలే తమ లొకాలిటీలో లేరు. అందుచేతనే శ్వేతలో న్యూనత పెరుగుతోందే తప్ప తగ్గడం లేదు.

సరళవంక ప్రశంసాపూర్వకంగా-చూశాడు రవి.

*

